# విముక్తి

"త్రిపుర"

ఒక పీడాదినుంచి కొత్తసూటు కుట్టించుకుందామని ప్రయత్నిస్తూ వుంటే ఇన్నాళ్ళకి వీలయేలా కనిపించింది. ఒక సూటుకోసం ఇంత ప్రయత్న మెందుకయ్యా? అని మీ రడగవచ్చు. దానికి కారణం విన్నవించుకుంటున్నా!

నాన్నగారిది చాల మెత్తని హృదయం. ఇంటికి ఎవరైనా అతిథి వస్తే దేవుడు పంపిన దూత అని అతి మర్యాదచేసి చాల గౌరవంగా అన్నీ నడిపించేవారు. అమ్మ కూడా పతివ్రతా శిరోమణి కనుక ఎదురు చెప్పక ఆయన అడుగుజాడల్లో నడిచేది. కాని ఈ అతిమర్యాదవల్ల మా ఇంటికి ప్రతి నెలా ఎవరో ఒకరు వచ్చి మకాం చేసి వెడుతూవుండేవారు. అందువల్ల మా ఇంట్లో చాల ఇబ్బందిగా వుండేది. అప్పులు కాకుండా వుండేటందుకు ఒక్కొక్కళ్ళం ఒక్కొక్కటి మానెయ్యవలసివచ్చేది. అప్పటికీ చాల కష్టంగానే నెలాఖరయ్యేది. పైకి ఏమీ అనకపోయినా, ఎంత పొదుపుచేసినా ఒక్కలాగే వుందని అమ్మకి విసుగ్గానే వుంది.

ఇల్లు దూరంగా మార్చి, ఇరుకుగావున్న ఇల్లు తీసుకుంటే, ఇల్లు తెలియక కొంతమంది, ఇరుకు భరించలేక కొంతమంది రావడం మానేస్తారని, అదికాక అద్దెలో మాకు కొంత కలిసివస్తుందని ఆలోచించి ఊరికి చివర 20 రూ॥ ఒక చిన్న యిల్లు పుచ్చుకున్నాం. కాని మా చుట్టాలకి మా మీద దయ తప్పలేదు. ఇల్లు ఏదోవిధంగా కనుక్కుని మాతోపాటే వాళ్ళూ అవస్థపడుతూ ఆ చిన్న ఇంట్లోనే మకాంవేస్తూ వచ్చారు.

ఆ రోజు ఉదయమే ఒక బెడ్డింగు, పెద్ద పెట్టె, మరచెంబుతో శివశంకరంగారు దిగారు. మా గుండెలు గుభేలుమన్నాయి. ఆయన మా నాన్నగారి పెత్తండ్రి కొడుకు పెళ్ళాం మేనమామ అల్లుడు. ఆయన సామాను చూసి చాలకాలం వుండేలా వున్నాడని ఊహించుకున్నాం.

ఆయన వచ్చి నెల అయినా ఆయన కదిలేలా మాకు కనిపించలేదు. మమ్మల్ని జలగలా పట్టుకున్నాడు. ఈయన్ని వదుల్చుకుందుకు ఎన్ని ఉపాయాలాలోచించినా లాభం కనిపించలేదు. ఆయన కుర్చీలో గుండుసూదులు పెట్టాము. చాల శాంతంగా అవి భరించాడు. ఆయనకి ముక్కుపొడుం, కళ్ళద్దాలు లేకపోతే గడిచేది కాదు. వాటితో ఆయన దాగుడుమూతలు ఆడేలా చేసేవాళ్ళం. కాని ఆయన చిన్నపిల్లల కన్నా ఎక్కువ ఉత్సాహంగా అవి వెతుక్కునేవాడు.

ఆయన కాఫీలో కొంచెం కారం కలిపేవాళ్ళం. ఆవేళ మరీ బాగుందని యింకో గ్లాసు ఎక్కువ త్రాగేవాడు. కుర్చీలో కత్తి తీసేసేవాళ్ళం. అది హాస్యంగా తీసుకుని ముందు తనే నవ్వేవాడు.

మేము నిరాశ చేసుకుని దిగాలు పడిపోయాం. మా తమ్ముడు (*B. A.* ఎకానామిక్సు) తన ఎకనామిక్సు తెలివినంతా ఉపయోగించి ఆయనతో సంభాషణలోకి దిగాడు.

తమ్ముడు : శంకరంగారూ! మన హిందూదేశపు ఆర్థికపరిస్థితి చాల హీనంగా వుందండీ.

శంక : అవునోయి, ప్రసాద్! ఫైవియర్ ప్లాను వేశారుగా పరిస్థితి బాగుపడవచ్చు!

ప్రసా : ఏమో! మధ్య తరగతి వాళ్ళు బాగా నలిగి నుసి అయిపోతున్నారు.

శంక : అవును వాళ్ళ పరిస్థితి చాల దుస్స హీనంగానే వుంది. వాళ్ళే ¾ జనాభా కూడాను.

ప్రసా : వాళ్ళ కుటుంబపోషణే వాళ్ళు జరుపుకోలేక బాధపడుతున్నారు. కట్టుకుందుకు గుడ్డ కొనుక్కోలేరు. కొంతమంది నెల పూర్తిగా తిండి కూడా తినలేరు.

శంక : చాల విచారించవలసిన విషయం.

ప్రసా : ఒక్క మనిషిని భరించడమన్నా చాల కష్టంగా వుంటోంది.

శం : నిజమే! ఇవన్నీ తెలిసినవాడివీ, తెలివైనవాడివీ కనుక చదువు పూర్తిచేసి వెంటనే ఉద్యోగంలో చేరి మీ నాన్నగారికి ఆర్థికంగా సహాయం చెయ్యడానికి ప్రయత్నించు. ఆయన రెండుమాటల్లో తేల్చేశాడు. మావాడి గొంతుకలో పచ్చి వెలక్కాయ పడింది. గుటకలు మింగుతూ లోపలికి వచ్చేశాడు. వాడిని చూసేపరికి

---

ఆడపిల్లల కాలేజీ హాస్టల్‌లో ఒకనాటి రాత్రి వినిపించిన ఒక సంభాషణ.

"సుశీ, సుందరీ! మీరిద్దరూ రేపు కాలేజి నాటకంలో వేషాలు వెయ్యబోతున్నారు కదా! ఎవరి పోర్షన్ ఎక్కువ కష్టము?"

"నాదేను!"

"నాదేను!"

"ఏం? ఎందుచేత?"

"సుందరి పెళ్లికాని పిల్ల వేషం వెయ్యబోతోంది. నేనేమో, ఇల్లాలి వేషం వెయ్యబోతున్నాను. పెళ్లిలేని పిల్లగా వుండటం కష్టమా, ఒకడి ఇల్లాలిగా బ్రతకటం కష్టమా నువ్వే చెప్పవే, సుబ్బులూ!"

---


పరిణామశాల లకు ప్రత్యేక ట్రీటుమెంటు చేయబడును. మీ లక్షణములను వ్రాసిపంపండి.

వివరములకు :

తోలేటి అంజనేయులు & సన్

మారుటేరు ·· ప. గో. జిల్లా.



శంకరంగారూ ! మన హిందూదేశపు ఆర్థికపరిస్థితి చాల హీనంగా వుందండీ......

అవునోయ్ ప్రసాద్ ఫైవియర్ ప్లాను వేశారుగా పరిస్థితి, బాగు పడవచ్చు !

అపుకున్న నవ్వు ఒక్కసారి వచ్చేసింది మాకందరికి వాడు కందగడ్డలా అయి వీధిలోకి వెళ్ళిపోయాడు కోపంతో.

మా నాన్నగారికి డబ్బువత్తిడి బాగా వున్నా పైకి చాల గంభీరంగా నేవున్నారు ఆయన గౌరవ, మర్యాదలకి లోపం లేకుండా ప్రవర్తిస్తున్నారు. కాని ఇంక ఆయన్ని వదలకూడదని నిశ్చయించుకున్నాము.

ఆరాత్రి భోజనాలయాక అందరం సమావేశమై పడుకున్న నాన్నగారిని లేపి తీసుకు వచ్చాం నాన్నగారు వచ్చి మెదలకుండా మా మాటలువింటూ కూర్చున్నారు అందరం తీవ్రంగా ఆలోచిస్తూ కొంతసేపు కూర్చున్నాం. మా చిన్నతమ్ముడు ఆయన కూరల్లో ఉప్పు ఎక్కువ వెయ్యమన్నాడు అమ్మ ఆయనకి తెలియకుండా ఇల్లు మార్చేయాలంది. మా చెల్లెలు ఆయన బట్టలు దాచేయమంది. నేను "ఒక చక్కని ఉపాయం .... " అన్నాను. "ఏమిటి" అని అయిదు కంఠాలు ఆశగా అరిచాయి నేను ఠీవిగా నవ్వుతూ వాళ్ళవైపుచూసి తల ఊపుతూ చూర్చున్నాను అందరూ "హు !" అని నిరాశగా ఊరుకున్నారు నా ప్లానుమీద వాళ్ళకి నమ్మకంలేదు. "సరే రేపు ప్రొద్దున ఆరు అయేసరికి ఆయన వెళ్ళిపోతాడు"అన్నా. అందరూ"చూద్దాం గా !"అన్నట్లు నావైపు చూసివెళ్ళిపోయారు" మర్నాడు అందరూ 4 గంటలకే లేచి ఎదురుచూస్తూ కూర్చున్నారు '7' అయింది. అందరూ ఆయన గదిలోకి తొంగిచూశారు. మామూలుగా '5' కే లేచి కాఫీకి తయారయే ఆయన గట్టిగా ముసుగుతన్ని గుఱ్ఱు తీస్తున్నాడు అందరూ నావైపు హేళనగా చూసి నవ్వేశారు. మా తమ్ముడు "అయింది నీ ప్లాను మహాత్యం" అన్నట్టు చూశాడు.

నేను ఏమిచెయ్యటమో తోచక దిగాలుగా చేతులు నులుపుకుంటూ కూర్చున్నా. '8' అయింది ఆయన రాలేదు మాతమ్ముడు రహస్యంగా నేను విషమిచ్చానేమో అని అడిగాడు అటువంటి పిచ్చిభయాలు అక్కరలేదని అభయహస్త మిచ్చాను. ఇంతలో గదిలో సందడి వినిపించింది

ఆయన నోటికి రుమాలు అడ్డుపెట్టుకుని తన సామాను సర్దుకుంటున్నాడు ఇంకో నిమిషానికి ఆయన గబగబా వెళ్ళిపోయాడు. మర్నాడు మాకు ఉత్తరం వచ్చింది. దాని సారాంశం ఇది ! మమ్మల్ని వంశపారంపరా తిట్టాడు. మాయింటికి ఇకముందు ఎవరూ రాకుండా జేస్తూ వున్నాడని, అలాగ ప్రతిజ్ఞ బూనాడని ఉంది ఆయన తిట్లు దీవనలుగా భావించి, ప్రతినకి నమస్కృతులు అర్పించాం.

అప్పుడు మావాళ్ళు నన్ను చుట్టుముట్టి ఏంచేశానో చెప్పమన్నారు నాకప్పుడు యుద్ధంలో దిగ్విజయం పొందినంత గర్వంగావుంది ఠీవిగా కమేన్డర్ ఇన్ - చీఫ్ లా అలమారు దగ్గఱికి వెళ్ళి శంకరం గారి కట్టుడు పళ్ళవరసలు తెచ్చిచూపాను. అందరూ పొట్ట చెక్కలయేలా నవ్వేరు. ఏమైనా అంతటితో నా ధర్మమా అని, శంకరంగారి ధర్మమా అని మాయింటికి అతిథి సత్కారాలు తక్కువయేలా కన్పిస్తున్నాయి కనుక ఆరోజు క్షీరాన్నంతో సహా సంతృప్తిగా భోంచేశాం ఆరోజంతా మావాళ్ళు నన్నో హీరోలా చూశారు

ఆ రోజు మొదలు ఎవరెవరికి ఏమి ముఖ్యంగా కావాలో లిస్టు వేస్తున్నారు. నేను నూటు కావాలి అని వేశాను ★